11th Year Anniversary · CELEBRATING

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 117 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శుక్రవారం 2 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 117 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | FRI 2 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## పెన్ పవర్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీ పరమేశ్వరానందగిరి స్వామీజీ చేతుల మీదుగా కార్యక్రమం





**విశాఖపట్నం, పెన్ పవర్, జనవరి 01 :**పెన్ పవర్ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం శ్రీ పరమేశ్వరానందగిరి స్వామీజీ తమ ఆశ్రమంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామీజీ మాట్లాడుతూ, అనతి కాలంలోనే పెన్ పవర్ పత్రిక పాఠకుల విశేష ఆదరణను సంపాదించుకోవడం అభినందనీయమని అన్నారు.నిజాలను నిర్భయంగా, నిస్సంకోచంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో పెన్ పవర్ తన ప్రత్యేకతను చాటుకుంటోందని స్వామీజీ ప్రశంసించారు. సమాజానికి అద్దంలా నిలిచే వార్తా కథనాలతో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతున్న పెన్ పవర్ పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు.2026 నూతన సంవత్సరంలో పెన్ పవర్ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని, పాఠకుల విశ్వాసాన్ని ఇంకా బలంగా సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సంపాదక బృందానికి, పాత్రికేయులకు స్వామీజీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు...

# కేసీఆర్ విమర్శలు దుర్మార్గం

- తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్
- కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవని వ్యాఖ్య
- కేసీఆర్‌కు నచ్చితే ఎంత, నచ్చకపోతే ఎంత అంటూ ఫైర్
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం మొదలైందన్న ఆనం
- ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, కేసీఆర్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు."ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని ప్రపంచమంతా కీర్తిస్తోంది. అలాంటిది... కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుపోతే ఎంత?" అంటూ ఆనం మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని అన్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంతటి సుపరిపాలన చూడలేదని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**కేసీఆర్ ఏమన్నారంటే...!**

ఇటీవల బీఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్, తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా, పెట్టుబడుల ఆకర్షణ కోసం నిర్వహించే సదస్సులు, చేసుకునే అవగాహన ఒప్పందాల (ఎంవోయూ) విషయంలో చంద్రబాబు అనుసరించిన వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు బిజినెస్ మీట్‌లు పెట్టడం, ఎంవోయూలు చేసుకోవడం సహజం. కానీ, గ్లోబల్ సమ్మిట్ పేరుతో దీనికి అనవసరమైన హైప్ క్రియేట్ చేయడం దేనికి? ఈ హైప్ కల్చర్‌కు ఆద్యుడు చంద్రబాబే కదా?" అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత ఏపీ సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు కుదిరిన ఒప్పందాలపై కేసీఆర్ ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు చెప్పిన లెక్కల

వివరాలు 2లో..

## కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

### యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్



- మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వంపై షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు
- అవినీతి, స్వార్థంతో దేశాన్ని చీకట్లోకి నెడుతున్నారని విమర్శ
- దేశాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు
- ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని ఆవేదన
- కొత్త ఏడాదిలో నిర్ణయాత్మక ఫలితం చూస్తామని ధీమా

వివరాలు 2లో..

## కొత్త సంవత్సరంలో బిగ్ షాక్..

# రూ. 111 పెరిగిన సిలిండర్ ధర

- 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను పెంచిన చమురు కంపెనీలు
- గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ ధర యథాతథం
- భారీగా తగ్గిన విమాన జెట్ ఫ్యూయల్ ధర



పెన్ పవర్ డెస్క్:నూతన సంవత్సరంలో దేశీయ హోటళ్లు, రెస్టారెంట్లు, సర్వీస్ ఆపరేటర్లకు చమురు కంపెనీలు షాక్ ఇచ్చాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.111 పెంచాయి. అయితే, ఈ పెరుగుదల

వివరాలు 2లో..

## ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త...

# వాహనదారులకు భారీ ఊరట

- కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్ హెచ్ఏఐ
- ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదన్న సంస్థ
- యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్‌తో వివరాల వెరిఫికేషన్
- ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులకే పూర్తిస్థాయి ధృవీకరణ బాధ్యత

వివరాలు 2లో..



## దేశం అందరిదీ.. కులమతాలకు

# అతీతంగా ఉండాలి

- సామాజిక సామరస్యంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు
- దేశం అందరిదని కులమతాలకు అతీతంగా ఉండాలని పిలుపు
- భగవత్ వ్యాఖ్యలను స్వాగతించిన బీజేపీ, శివసేన నేతలు
- డెహ్రాడూన్ ఘటన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు

వివరాలు 2లో..



## అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

### తొలి రైలు పరుగులు పెట్టేది ఈ రూట్‌లోనే..!



- గువాహటి-కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు
- త్వరలోనే జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- మొత్తం 16 కోచ్‌లు.. 823 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు
- 3 ఏసీ టికెట్ ధర సుమారు రూ. 2,300గా నిర్ణయం

పెన్ పవర్ డెస్క్:దేశంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పరుగులకు సిద్ధమైంది. ఈ రైలుకు సంబంధించిన తొలి రూట్‌ను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు అధికారికంగా ప్రకటించారు. అస్సాంలోని గువాహటి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు నడవనుందని

వివరాలు 2లో..

## ఆ 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు...

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూముల తొలగింపు
- ప్రైవేట్ పట్టా భూములను జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తూ మంత్రి అనగాని తొలి సంతకం
- మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధుల భూములకు కూడా విముక్తి
- జనవరి 2 నుంచి ఇంటింటికీ కొత్త పాస్‌బుక్‌ల పంపిణీకి శ్రీకారం
- భూ అక్రమాల నివారణకు ప్రత్యేక యాప్ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటన

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు, భూ యజమానులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో కీలకమైన శుభవార్త అందించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లకు తీవ్ర ఆటంకంగా మారిన 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూములను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం

వివరాలు 2లో..



# ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు



- భద్రతా లోపాలున్నా విమానాలు నడిపిన పైలట్లు
- రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం
- వరుస సాంకేతిక లోపాలతో ఎయిర్ ఇండియా సతమతం

పెన్ పవర్ డెస్క్:భద్రతా ప్రమాణాల ఉల్లంఘనపై ఎయిర్ ఇండియా కాక్‌పిట్ సిబ్బందికి విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ-టోక్యో మధ్య నడిచిన విమానాల్లో భద్రతా లోపాలు, నిబంధనల అతిక్రమణ ఉన్నా.. వాటిని పట్టించుకోకుండా విమానాలను నడిపినందుకు ఈ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని

వివరాలు 2లో..

## 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం...

### డిసెంబరు 27న రికార్డు స్థాయిలో విక్రయాలు



- 2025లో రికార్డు స్థాయిలో శ్రీవారి లడ్డూల విక్రయాలు
- మొత్తం 13.52 కోట్ల లడ్డూలను విక్రయించిన టీటీడీ
- 2024తో పోలిస్తే 1.37 కోట్ల లడ్డూలు అదనం
- భక్తుల రద్దీ, నాణ్యతపై నమ్మకమే అమ్మకాలు పెరగడానికి కారణం

పెన్ పవర్ డెస్క్:తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాల్లో 2025వ సంవత్సరం సరికొత్త రికార్డును నెలకొల్పింది. 2025లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మొత్తం 13.52 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయించింది. 2024లో విక్రయించిన 12.15 కోట్ల

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రీ ఎంట్రీ ఏ పార్టీ నుంచి?

వైసీపీ టిక్కెట్ కు మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశం కనిపిస్తుంది. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే గురునాథ రెడ్డి తిరిగి రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. తమ కుటుంబం తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతుందని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తామని గురునాథ రెడ్డి ప్రకటించడం ఇప్పుడు అనంతపురం జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాజకీయాల్లోకి తిరిగి రీ ఎంట్రీకి ఆయన సిద్ధమవుతున్నట్లే కనిపిస్తుంది. గత కొన్ని దఫాలుగా పోటీకి దూరంగా ఉన్న గురునాథ రెడ్డి ఈ సారి మాత్రం పోటీకి సిద్ధమవుతున్నారు.

**వైఎస్ హయాంలో...**

రాజకీయ నేపథ్యమున్న కుటుంబం నుంచి బి. గురునాథరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన తన సోదరుడు బి. నారాయణ రెడ్డి అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2009లో అనంతపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి తొలిసారి శాసనసభకు ఎన్నికయ్యాడు. బి.గురునాథరెడ్డి వై.యస్. రాజశేఖరరెడ్డి కి అనుంగు శిష్యుడిగా పేరుపొందారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం 2012లో ఎమ్మెల్యేగా పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీని విడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

**వైసీపీ నుంచేనా...మరి ఇంకా ఏదైనా?**

తర్వాత 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో గురునాథరెడ్డి వైసీపీ తరపున పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన 2014లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాడు, ఆయన అనంతరం వైఎస్సార్‌సీపీ సీజీసీ సభ్యుడిగా నియమితుడయ్యారు.గురునాథరెడ్డి 2017 నవంబర్ 30న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. అయితే టీడీపీలో తనకు తిరిగి ప్రాధాన్యత లభించకపోవడంతో గురునాథరెడ్డి అనంతరం 2018లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అయితే 2019, 2024 లో ఆయనకు వైసీపీ టిక్కెట్ దక్కలేదు. దీంతో ఈసారి ఆయన ఏ పార్టీ నుంచి ఎన్నికల బరిలోకి దిగుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి

సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

# కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ... తీవ్ర అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో షేక్ హసీనా సందేశాన్ని పంచుకుంది. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారు" అని హసీనా పేర్కొన్నారు.ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు."మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలి" అని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు."ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తాం" అని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

# ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

ఆదేశించింది.ముఖ్యంగా ఢిల్లీ నుంచి టోక్యో వెళ్లిన ూ×-357, తిరుగు ప్రయాణంలో టోక్యో నుంచి ఢిల్లీ వచ్చిన ూ×-358 విమానాల నిర్వహణలో లోపాలు జరిగినట్లు డీజీసీఏ గుర్తించింది. ఈ విమానాలకు సంబంధించిన 'మినిమమ్ ఎక్విప్‌మెంట్ లిస్ట్ (వీజూ)' నిబంధనలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఇది కేవలం ఒక్కసారి జరిగిన పొరపాటు కాదని, గతంలోనూ వేరే సెక్టార్లలో ఇలాంటి ఉల్లంఘనలే జరిగాయని డీజీసీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం.. బాధ్యులైన పైలట్లపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని ప్రశ్నించింది.మరోవైపు గత నెలలో ఢిల్లీ-ముంబై విమానం (ూ×జ 887) ఇంజిన్ సమస్యతో వెనక్కి వచ్చిన ఘటనపైనా డీజీసీఏ విచారణ జరుపుతోంది. ఆ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే రెండో ఇంజిన్‌లో ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోవడంతో పైలట్లు వెంటనే ఆ ఇంజిన్‌ను షట్ డౌన్ చేసి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానాల్లో వరుసగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నా వాటిని నడపడంపై డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనలన్నింటిపైనా డైరెక్టర్ ఎయిర్ సేఫ్టీ పర్యవేక్షణలో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

# ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త... వాహనదారులకు భారీ ఊరట

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం 'నో యువర్ వెహికల్' (ఖ్ఎ) ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనూ×) గురువారం ప్రకటించింది. ఈ కొత్త నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఊరట లభించనుంది.ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత కేవైవీ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యాన్ని నివారించేందుకే ఈ సంస్కరణ తీసుకొచ్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు ఉన్నప్పటికీ, కేవైవీ అప్‌డేట్ కాలేదన్న కారణంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తాజా నిర్ణయంతో ఆ సమస్యలు తొలగిపోతాయని పేర్కొంది.కొత్త ఫాస్టాగ్‌లకే కాకుండా, ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఫాస్టాగ్ దుర్వినియోగం, తప్పుగా జారీ చేయడం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కేవైవీ అవసరమవుతుందని చీనూ× స్పష్టం చేసింది. ఎలాంటి ఫిర్యాదులు

లేని పాత ఫాస్టాగ్‌లకు కేవైవీ తప్పనిసరి కాదు.వినియోగదారులకు ప్రక్రియను సులభతరం చేస్తూనే, వ్యవస్థలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు చీనూ× చర్యలు చేపట్టింది. ఇకపై ఫాస్టాగ్ యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధృవీకరించుకోవాలని బ్యాంకులకు కఠిన నిబంధనలు విధించింది. ఒకవేళ వాహన్ పోర్టల్‌లో వివరాలు లేకపోతే, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (=జ) ద్వారా సరిచూసుకున్న తర్వాతే ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో విక్రయించే ఫాస్టాగ్‌లకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. ఈ మార్పులతో వెరిఫికేషన్ బాధ్యత పూర్తిగా బ్యాంకులపైనే ఉంటుందని, వినియోగదారులకు ఇబ్బందులు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని చీనూ× తెలిపింది.

# 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం...

- మొదటి పేజి తరువాయి

లడ్డూలతో పోలిస్తే ఇది సుమారు 1.37 కోట్లు అధికం కావడం విశేషం.

2025లో లడ్డూల అమ్మకాల్లో దాదాపు పది శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, డిసెంబర్ 27వ తేదీన ఒక్కరోజే ఏకంగా 5.13 లక్షల లడ్డూలు విక్రయించి టీటీడీ మరో రికార్డు సృష్టించింది. ఏడాది పొడవునా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడం, ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనం వంటి ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు, సెలవు రోజుల్లో భక్తులు భారీగా తరలిరావడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల్లో ఉన్న అచంచల విశ్వాసం, పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా టీటీడీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 3.5 లక్షల నుంచి 4 లక్షలకు పెంచడం వంటి చర్యలు కూడా అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి. గతేడాది జులై నెలలో ఏకంగా రూ.62.2 కోట్ల విలువైన లడ్డూలు అమ్ముడవడం కూడా ఈ ఏడాది రికార్డులో కీలక పాత్ర పోషించింది.

## ఆ 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు...

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

తన శాఖలో తొలి సంతకం చేశారు.మంత్రి ఆదేశాల ప్రకారం, ప్రైవేట్ పట్టా భూములను 22ఏ జాబితా నుంచి సంపూర్ణంగా తొలగించారు. ఈ భూములకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసినా లేదా చేయకపోయినా, అధికారులే సుమోటోగా చర్యలు తీసుకుని జాబితా నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సరైన పత్రాలు ఉన్న మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగుల భూములతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా ఈ నిషిద్ధ జాబితా నుంచి మినహాయించాలని ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన భూములపై త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం (జీవోఎం)లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, భూ యజమానుల హక్కులను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని వివరించారు. ఫ్రీహోల్డ్ భూములపై రెండు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని, ఫిబ్రవరి నుంచి దీని అమలు ప్రారంభమవుతుందని

హామీ ఇచ్చారు. జనవరి 2 నుంచి ఇంటింటికీ వెళ్లి రైతులకు కొత్త పాస్‌బుక్‌లు అందజేయనున్నట్లు ప్రకటించారు.భూ అక్రమాలను అరికట్టేందుకు ఆధార్‌తో సర్వే నంబర్‌ను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం ప్రత్యేక యాప్‌ను కూడా తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. భూ వివాదాల్లో తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులకు, భూ యజమానులకు పెద్ద ఊరట లభించనుంది. భూ లావాదేవీలు ఇకపై సులభతరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం

- మొదటి పేజి తరువాయి

ప్రకారం చూస్తే, ఈపాటికి ఆంధ్రప్రదేశ్‌కు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి. కానీ కనీసం రూ.10 వేల కోట్లు కూడా రాలేదు" అని ఎద్దేవా చేశారు.ఈ క్రమంలోనే విశాఖలో జరిగిన ఓ పారిశ్రామిక సదస్సు గురించి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు విశాఖలో జరిగిన సదస్సులో ఎంవోయూలపై ఎవరు సంతకాలు పెట్టారో తెలుసా? వంట మనుషులు! స్టార్ హోటళ్లలో పనిచేసే వంటవాళ్లు, సప్లై చేసేవాళ్లతో సంతకాలు పెట్టించారు" అంటూ వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల హామీలు ఇచ్చి, కనీస పెట్టుబడులు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు.

# అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

- మొదటి పేజి తరువాయి

ఆయన వెల్లడించారు. ఇప్పటికే ఈ రైలు టెస్టింగ్, సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు.ఇటీవల కోటా-నాగ్డా సెక్షన్‌లో నిర్వహించిన ఫైనల్ ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో విజయవంతంగా దూసుకెళ్లింది. ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉండగా.. ఇందులో 11 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఒకేసారి మొత్తం 823 మంది ప్రయాణించేలా దీనిని రూపొందించారు. వ్యాపారవేత్తలు, కుటుంబాలు, విద్యార్థులతో పాటు పర్యాటకులకు ఈ రాత్రిపూట ప్రయాణం (ఓవర్‌నైట్ జర్నీ) ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

టికెట్ ధరల విషయానికొస్తే.. ఆహారంతో కలిపి థర్డ్ ఏసీకి సుమారు రూ. 2,300, సెకండ్ ఏసీకి రూ. 3,000, ఫస్ట్ ఏసీకి రూ. 3,600గా ఉండనున్నట్లు సమాచారం.

ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ ఈ రైలును తీర్చిదిద్దారు. ఎర్గోనామిక్ బెర్తులు, ఆటోమేటిక్ డోర్లు, అత్యాధునిక లైటింగ్, శబ్దం రాకుండా ప్రత్యేక చర్యలు, కవచ్ యాంటీ కొలిజన్ సిస్టమ్ వంటి ఆధునిక హంగులు ఇందులో ఉన్నాయి. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో కూడిన ఈ వందే భారత్ స్లీపర్.. రాత్రి ప్రయాణాల్లో ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుందని రైల్వే శాఖ తెలిపింది.

# నూతన సంవత్సరం వేళ గ్యాస్ సిలిండర్ షాక్.. రూ.111 పెరిగిన వాణిజ్య సిలిండర్

- మొదటి పేజి తరువాయి

గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్‌కు వర్తించదు. గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు.తాజా సవరణతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.111 పెరిగి రూ.1,691.50కి చేరుకుంది. ముంబైలో రూ.1,531.50 నుంచి రూ.1,642.5కు, కోల్‌కతాలో రూ.1,684 నుంచి రూ.1,795కి, చెన్నైలో రూ.1,739.50 నుంచి రూ.1,849.50కి పెరిగింది. అదే సమయంలో విమానాల్లో వాడే ఇంధనం ఏటీఎఫ్ ధర భారీగా తగ్గింది. ఢిల్లీలో జెట్ ఇంధనం కిలో లీటర్‌కు రూ.7,353 తగ్గింది.

## టి.డి.పి నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన పైడి వెంకట రావు దంపతులు



**ఏలూరు జనవరి 1 పెన్ పవర్ :** ఏలూరు నగరపాలక సంస్థ 19వ డివిజన్ ఇంచార్జ్ పైడి వెంకట్రావు నూతన సంవత్సర సందర్భంగా

ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగర మేయర్ దంపతులు షేక్ నూర్జహాన్ పెదబాబు, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, టిడిపి నాయకులు కంప్యూటర్ ప్రసాద్, జనసేన, బిజెపి నాయకులకు,డివిజన్ ప్రజలను,టిడిపి కార్యకర్తలను కలసి పైడి వెంకట్రావు పార్వతి దంపతులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలో , నియోజకవర్గ శాసనసభ్యులు బగేటి చంటి నేతృత్వంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాల అమలు తీరును ఆయన ప్రశంసించారు. డివిజన్ పరిధిలోపార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, డివిజన్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తున్నట్లు తెలిపారు.


# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## పెన్ పవర్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 01:** గురువారం అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. నరసింహమూర్తి పెన్ పవర్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. సీఐ నరసింహమూర్తి మాట్లాడుతూ పెన్ పవర్ దినపత్రిక ప్రజలకు అధికారులకు వారధిల పనిచేస్తుందని, ప్రతి విషయము ప్రజలకు తెలియజేయడములో ముందంజలో ఉందని,ఇలానే పట్టుదలతో పనిచేసి ప్రజలకు, అధికారులు కు పత్రిక అందుబాటులో ఉండాలని సిఐ అన్నారు. అడ్డతీగల ఎస్సై వినోద్ మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి పత్రికా రంగంలోపెన్ పవర్ దినపత్రిక దూసుకుపోతుందని, ప్రముఖ పత్రికలకు దీటుగా పనిచేస్తుందని ఎస్సై వినోద్ ప్రశంసించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో వై.రామవరం, గంగవరం,



డి.కొత్తూరు పోలీస్ స్టేషన్ ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా పేరుతో కార్యాలయ బోర్డులు ఏర్పాటు




**నూతన జిల్లా పరిపాలనకు అధికారిక శ్రీకారం**

**గంగవరం, పెన్ పవర్ జనవరి 1 :**నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లా పరిపాలనకు మండలంలో గురువారం అధికారికంగా శ్రీకారం చుట్టారు. మండలంలోని గంగవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల తహసీల్దార్ (ఎం.ఆర్.ఓ) సిహెచ్ శ్రీనివాసరావు సమక్షంలో పోలవరం జిల్లా పేరుతో కార్యాలయం వద్ద బోర్డును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, వి.ఆర్.ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని నూతన జిల్లా పరిధిలో పరిపాలనా కార్యకలాపాలను ప్రారంభించారు. ఫైళ్ల స్వీకరణ, ప్రజావినతుల నమోదు, వివిధ రకాల ధృవపత్రాల జారీ తదితర సేవలు ఇకపై నూతన పోలవరం జిల్లా పరిధిలోనే అమలులో ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సంవత్సరంతో పాటు నూతన పోలవరం జిల్లా ఏర్పాటు కావడం ఆనందదాయకమని తెలిపారు. జిల్లా కేంద్రంగా రంపచోడవరం ఏర్పాటు కావడంతో అన్ని శాఖల మధ్య సమన్వయం మరింత బలపడుతుందని అన్నారు. పోలవరం జిల్లా ఏర్పాటుతో మండల ప్రజలకు రెవెన్యూ పరిపాలన మరింత చేరువైందని పేర్కొన్నారు.

భూసమస్యలు, ధృవపత్రాలు, ప్రజావినతులను వేగంగా పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, కార్యాలయం పూర్తిస్థాయిలో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లా నామఫలకాలనుఏర్పాటు చేశారు.

★ **మండల తహసీల్దార్,సరస్వతి,రెవిన్యూ సిబ్బంది.**




**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.1:**మండలంలోని రేఖపల్లి తహసీల్దార్,కార్యాలయం వద్ద గురువారం మండల తహసీల్దార్,సరస్వతి సమక్షంలో నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా పరిపాలనకు శ్రీకారం నూతన పరిపాలనకు అధికారికంగా శ్రీకారం చుట్టారు.మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలోమండల రెవెన్యూ అధికారి(ఎం.ఆర్.ఓ) సరస్వతి,రెవెన్యూ,ఇన్‌స్పెక్టర్,ఎం.రామకృష్ణ,వి.ఆర్.ఓ. లు,రెవెన్యూ సిబ్బంది.ద్వారా నూతన జిల్లా పరిపాలన కార్య కలాపాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా రెవెన్యూ కార్యా లయంలో నూతన పోలవరం జిల్లా నామఫలకా లను ఏర్పాటు చేసి,ఫైళ్ల స్వీకరణ,ప్రజావినతుల నమోదు, వివిధ రకాల ధృవపత్రాల జారీ వంటి సేవలు ఇకపై నూత న పోలవరం జిల్లా పరిధిలోనే అమలవుతాయని,అధికా రులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎం.ఆర్.ఓ సరస్వతి మాట్లాడుతూ నూతన సంవత్సరంతో పాటు నూతన పోలవరం జిల్లా ఏర్పడడం ఆనందదాయక విషయమే జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువైంది. జిల్లా కేంద్రంగా రంపచోడవరం ఏర్పడటం వల్ల అన్ని శాఖ ల మధ్య సమన్వయం మరింత బలపడుతుంది.అని అన్నారు.పోలవరం జిల్లా ఏర్పాటుతో వి.ఆర్.పురం మండల ప్రజలకు రెవెన్యూ పరిపాలన మరింత దగ్గర వుతుంది .భూసమస్యలు,ధృవపత్రాలు, ప్రజావినతులు వేగంగా పరిష్కరించడమే మా ప్రధాన లక్ష్యం కార్యాల యం పూర్తిస్థాయిలో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తామని,భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.



## పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,జనవరి 1;** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా జర్నలిజం పనిచేస్తూ ఉంటుందని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ అన్నారు. గురువారం నూతన సంవత్సర 20 26 పెన్ పవర్ క్యాలెండర్ వారు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిజం వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి జర్నలిజం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా జర్నలిజం పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాదు, కొండపల్లి ప్రసాదు, సొసైటీ చైర్పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బి ఏ బ్రాశాస్త్రి, జనసేన నాయకులు పదం వెంకటకృష్ణ, పంచాయతీ రాజ్ శాఖ ఏ ఈ యు రామానుజం, జీలుగుమిల్లి జగదాంబ ఆటో యూనియన్ అధ్యక్షులు దేవుడు శ్రీను, కూటమి నాయకులు బుడుపుటి చిరంజీవి, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల ఇంట నూతన సంవత్సర వేడుకలు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 1:**నూతన సంవత్సర సందర్భంగా నగరంలోని రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులు ఇంట నాయకులు, కార్యకర్తలు సమక్షంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు ఇంటి వద్ద అధికారులు ,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయన్ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఇంటి వద్ద కూడా నియోజకవర్గం అధికారులు ,ప్రజాప్రతినిధులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఇంటి వద్ద నియోజవర్గం చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పార్టీ కార్యాలయంలో అదే విధంగా రాజమండ్రి పార్లమెంటరీ వైసీపీ కన్వీనర్ డాక్టర్ గూడూరు శ్రీనివాసు కార్యాలయంలోనూ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంటి వద్ద కూడా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## కోడి పందాలపై దాడి

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జనవరి 1;** కోడి పందాలు నిర్వహించే 14 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు జీలుగుమిల్లి ఎస్సై విక్రాంత్ కుమార్ తెలిపారు. గురువారం వంక వారి గూడెం, స్వర్ణవారిగూడెం, దర్భ గూడెం గ్రామాలలో కోడిపందాల శిబిరంపై దాడి చేశారు. వీరి వద్ద నుండి 7480 రూపాయలు నగదు, మూడు కోళ్లు ,కోడి కత్తులు మూడు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి



**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.1**:మండలంలోని వి.ఆర్.పురం యేసు క్రీస్తు దేవాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు క్రీస్తు సోదరులకు,సోదరీమణులకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు క్రీస్తుకు సంబందించిన పాటనుపాడి,క్రీస్తుసో దరులకు,సోదరీమణులకు వినిపించారు.క్రీస్తు సోదరులు, సోదరీమణులు ఆనందముతో మాజీ జడ్పిటిసిముత్యాల రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు.మండల అభివృద్ధే లక్ష్యంగా ప్రజలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామ ని సమస్యల పరిష్కారానికి పోరాడుతామని,మాజీ జడ్పీ టీసీ ముత్యాల రామారావు అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి. పాయంరామారావు.బీజేపీ నాయకులు టీడీపీ మండల నాయకులు,ముత్యాల చంద్ర శేఖర్, ప్రజాప్రతి నిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.



**రంపచోడవరం, జనవరి 1 :-** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయావ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. గురువారం రంపచోడవరం ఏరియా ఆసుపత్రినీ ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రోగులను పరామర్శించి నూతన సంవత్సరం సందర్భంగా వివిధ రకాలైన ఫ్రూట్స్ ప్రాజెక్ట్ అధికారి పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ ఏరియా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ ఆస్పత్రిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది అదేవిధంగా మొత్తం ఈ ఆసుపత్రిలో ఎంతమంది పేషెంట్లు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఆసుపత్రిలో వైద్యాధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. వివిధ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా అందుచున్నది కొన్ని వార్డులలో వైద్య సేవలు పొందుతున్న పేషంట్లను ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సూర్య ప్రకాశ్ రావ్, వైద్యాధికారి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల శిబిరంపై దాడి. ఎస్సై మనోహర్

**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 1.** మండలంలోని హుకుంపేట గ్రామ శివారులో రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దాడి చేసినట్లు గోపాలపురం ఎస్సై మనోహర్ తెలిపారు. హుకుంపేట, ఎల్ ఎన్ డి పేట గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు కోడిపందాలు నిర్వహిస్తున్నారన్నారు. ట్రైన్ శిక్షణ ఎస్ఐ శివ గణేష్ తో కలిసి దాడి చేసి ఏడుగురు వ్యక్తుల్ని పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుండి 4500 నగదు, రెండు కోడి కత్తులు, రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకున్న మన్నారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



# రంప ఐటీడీఏలో నూతన సంవత్సర వేడుకలు



**రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 1 :** 2026 సంవత్సరంలో ఏజెన్సీలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో. ఈసంవత్సరం మంచి వర్షాలు పడి మంచి పంటలు పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు మంచి ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మంచి సేవలు అందించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఏజెన్సీలోని వివిధ శాఖల అధికారులతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ముందుగా ఈ ప్రాంత ప్రజలందరికీ, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు, గిరిజనులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వివిధ ప్రజా ప్రతినిధులు ప్రాజెక్ట్ అధికారి కి బొకేలు అందజేసి కేకులు కట్ చేసి, నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు ప్రాజెక్ట్ అధికారికి అందజేసారు. ప్రతి గ్రామంలో నెట్వర్క్ సేవలు. ప్రజలందరికీ సకాలంలో వైద్య సేవలు. త్రాగునీరు. విద్యాభివృద్ధి. రహదారులు తదితరవి ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఏజెన్సీలోని ముఖ్యంగా మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో లబ్ధిదారులకు అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటైన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. నూతన జిల్లా ఏర్పాట అయిన వలన ఈ ప్రాంత ప్రజలు వివిధ రకాలైన సమస్యలు పరిష్కరించే విధంగా ఎప్పటికప్పుడు సమస్యలు దరఖాస్తుల అర్హతలను బట్టి ప్రభుత్వ నిబంధన ప్రకారం సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డివిఎస్ రమణ,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, జిసిసి డివిజనల్ మేనేజర్ జయశ్రీ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, డి ఎల్ డి ఓ కె. కోటేశ్వరరావు,ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ సూర్య ప్రకాశం, డిఎం అండ్ హెచ్ ఓ పి. సరిత, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,ఏపిడి దేగలయ్య, పిహెచ్ఓ దేవదానం,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, తాసిల్దార్ పి. బాలాజీ.ఎంపీడీవో ప్రసాద్, ఉపాధి హామీ పథకం ఎపిడి విశ్వనాథ్ శ్రీనివాసరావు, ట్రెజరీ అధికారి కుమార్, సి డిపిఓలు కె. ఉమా, క్రాంతి కుమారి, శాంతి కుమారి, ప్రత్యూష లక్ష్మి, ఏ టి డబ్ల్యూ ఓ లు జి. శంభుడు, కృష్ణ మోహన్, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు,అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు.డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు,వివిధ శాఖల సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం గ్రామీణ ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపాలి

- లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మేక కనకరాజు



**ఏలూరు జనవరి 1 పెన్ పవర్ :** ఈ నూతన సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మేక కనకరాజు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను కూటమి పార్టీల నాయకులను, దెబ్బ గూడెం టిడిపి నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలను కలసి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సారాజ్యంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, సూపర్ సిక్స్ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేరుచున్నాయని అన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీ వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని చూపనున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన గ్రామ పంచాయతీలను ఆర్థిక పరిపుష్టత కల్పించడానికి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసి పల్లె పండుగ పనులను వేగవంతంగా పూర్తి చేసి, గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో గ్రామంలో స్వచ్ఛ పరిశుభ్రత కు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందన్నారు. అదేవిధంగా రక్షిత మంచినీటి పథకంలో భాగంగా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

## జగ్గంపేట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 1:** జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండటంతో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొత్త కొండబాబు, తదితరుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, పలువురు అధికారులు, పల సంఘాలు, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. టిడిపి యువనేత వెలిశెట్టి బుజ్జి పుట్టినరోజు సందర్భంగా జీను మణిబాబు జగ్గంపేట గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

## జగదీశ్వరి విజయ్ దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ.

**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, జనవరి 1.** రాష్ట్ర క్రీడ సాధికారత సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ దంపతులు కు పలువురు గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పోలవరం నియోజకవర్గంలోని చేగొండపల్లి గ్రామంలో ఉన్న ఈ దంపతుల స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. అనంతరం గురువారం ఉదయం నుండి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, క్రీడాకారులు అలాగే ఏలూరు జిల్లాలోని పలు గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జగదీశ్వరి విజయ్ దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పలు ఉద్యోగ కార్మిక సంఘాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్లను సైతం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ దంపతులు ఇరువురు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో మంచి కార్యక్రమాలను చేపడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన పలువురు ఉద్యోగులు జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## దేశం, రాష్ట్రం మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం మరింత బలాన్ని చేకూరుస్తుయి.



ఘనంగా నూతన సంవత్సరశీ శుభాకాంక్షలు.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 01.** బిజెపి నేత, మునిసిపల్ మాజీ చైర్మన్, ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు శ్రీ ఈతకోట భీమశంకర రావు (తాతాజీ ) కు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు,ఛాంబర్ సభ్యులు,కిరాణా వర్తక సంఘ సభ్యులు, ఎరువుల వ్యాపారులు, అభిమానులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి తాతాజీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరశీ లో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, దేశం, రాష్ట్రం మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం శక్తివంతం గా రూపొందిందని ప్రపంచ దేశాల్లో భారత్ ప్రతిష్ట ఎంతో పెరిగిందన్నారు. అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని వర్తక, వ్యాపారాలు లాభసాటి కావాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిశీ చారు. ప్రముఖ వ్యాపారవేత్త దూలం శ్రీనివాస్,బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు సమయమంతుల కాశీ, పెంటపాడు మండల అధ్యక్షులు ఇమ్మంది శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు,ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి వి ఆర్ వి ఎల్ నారాయణ,ఓ బిసి మోర్చా జోనల్ ఇంచార్జి ఐనం బాలకృష్ణ, పడమర విప్రుల సొసైటీ అధ్యక్షులు పసుపులేటి అమ్మిరాజు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి,ఎస్టీ మోర్చా నాయకురాలు కె. కళ్యాణి,గోకా మహాలక్ష్మి,ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ,బిజెపి గూడెం ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ,ఉపాధ్యక్షులు చెరుకూరి గంగాధర్,ఇమ్మంది బెనర్జీ,యువమోర్చ జిల్లా కార్యదర్శి పత్స గోపాల కృష్ణ, మండల మాజీ అధ్యక్షులు పత్స రామకృష్ణ, యువమోర్చ ఉపాధ్యక్షులు కంచెర్ల రాజా,జెడ్ ఆర్ సి సి సభ్యులు రవి అగర్వాల్,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు కొల్లి రాజశేఖర్,పార్టీ ప్రముఖులు,వ్యాపార ప్రముఖులు,మిత్రులు తాతాజీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.

**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 1.**



నూతన సంవత్సర వేడుకల్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని గోపాలపురం దేవరపల్లి నల్లజర్ల ద్వారకాతిరుమల మండలాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనితను యర్నగూడెంలోని పార్టీ కార్యాలయంలో కలిసి శు భాకాంక్షలు తెలిపారు. గోపాలపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలగా శ్రీరామమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసం మోహన్ రెడ్డి, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలి వేణు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మాజీ మంత్రి వనితను కలిసి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం రాజమహేంద్రవరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీకి మంచి జరగాలని కోరుకున్నారు. స్థానిక నాయకులు కోసం రామ్మోహన్ రెడ్డి, ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి, పోతుల అప్పి రెడ్డి లను గోపాలపురం గ్రామస్తులు పూల గుచ్చం తో నూతన సంవత్సర సందర్భంగా ఘనంగా సన్మానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాలు వేణు డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, వైసీపీ నాయకులు జెట్టి గురునాథం, జక్కంపూడి రాజా లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చకర్ల రవి, ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి, కురుకూరి నాగేశ్వరరావు, బొమ్మా మురళి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, సత్తిరెడ్డి, ఎస్కే మస్తాన్, కాకులపాటి శ్రీను, పంది ప్రకాశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.

## జనసేనలో భారీ చేరికలు

- బాదంపూడి మాజీ సర్పంచ్ సాయిబాబా ఆధ్వర్యంలో 250 మంది పార్టీలోకి



**పెన్ పవర్, ఉంగుటూరు జనవరి 1:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై జనసేన పార్టీలోకి చేరినట్లు బాదంపూడి మాజీ సర్పంచ్ యామల సాయిబాబా తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సాయిబాబా, ఆయన తనయుడు యామల ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో సుమారు 250 మంది గ్రామస్తులు జనసేన పార్టీలో చేరారు.

ఉంగుటూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు నూతనంగా చేరిన వారికి జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు విశ్రాంత పీడీ ఆదిరెడ్డి సత్యనారాయణ కూడా జనసేన పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి విధానాలు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఆ విశ్వాసానికి నిదర్శనంగానే జనసేన పార్టీలోకి రోజు రోజుకు భారీగా చేరికలు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

భవిష్యత్తులో ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీకి కంచుకోటగా మారబోతోందని ఎమ్మెల్యే ధర్మరాజు స్పష్టం చేశారు.

## రెవిన్యూ అసోసియేషన్ డైరిని ఆవిష్కరించిన కలెక్టర్ వెట్రీసెల్వి



**ఏలూరు జనవరి 1 పెన్ పవర్:** నూతన సంవత్సర సందర్భముగ జిల్లా జే.ఎ.సి చైర్మన్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె రమేష్ కుమార్ ఆద్వర్యములో జిల్లా కలెక్టర్ వెట్రీసెల్వి,జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ ,జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావును మర్యాధపుర్వకముగా కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేసారు.జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్లతో రెవిన్యూ అసోసియేషన్ డైరి ని ఆవిష్కరణ జరిగింది . ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి ఏ. ప్రమోద్ కుమార్, అసోసియేట్ ప్రేసేడెంట్ జి.విజయకుమార్ రాజు, వైస్ ప్రెసిడెంట్ కె. చల్లాన్ దొర, కె. రవి చంద్ర రావు,పి.మాధవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సి హెచ్.యశ్వంత్, జాయింట్ సెక్రెటరీ నాజీమ బేగం, కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ నాయక్, సెక్రెటరీ బాల రామ కృష్ణ, డివిజన్ సెక్రెటరీ కృష్ణ స్వామి, సెక్రెటరీ శివ తదితరులు పాల్గొన్నారు.ద

## డా.గూడూరి శ్రీనివాస్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 1:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డా.గూడూరి శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ నాయకులు. ఈ నేపథ్యంలో డా.శ్రీనివాస్ దంపతులకు పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దేవం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోటరామకృష్ణ. పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, వైసీపీ సీనియర్ నాయకులు సుంకర సత్యనారాయణ, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్



**తాళ్లపూడి, పెన్ పవర్, జనవరి 1:** నూతన సంవత్సరం సందర్భంగా పెద్దేవం గ్రామ పంచాయతీ కార్యదర్శి కామేశ్వరి ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిలుగా పాల్గొని, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసిన సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గ్రామ ప్రజలకు, సచివాలయ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియచేసి, అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# సద్భావనతో అభివృద్ధి సాధిద్దాం. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 01.** కొత్త సంవత్సరంలో, సరికొత్త ఆలోచనలతో, సద్భావనతో అభివృద్ధిని సాధిద్దామని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీ సంఖ్యలో కూటమి నాయకులు,అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం భారీ గా నిధులు కేటాయిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి,కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ధ్వంస మైన మైన రోడ్లన్నిటిని పూర్తిస్థాయిలో నిర్మిస్తున్నామని తెలిపారు.ఎక్కడా అవినీతికి తావు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందరూ సహకరించాలని ఆయన కోరారు.నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కార్యాలయం అధికారులు, మునిసిపల్ అధికారులు, పోలీసులు అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఈతకోట తాతాజీ,తోట రాజా,వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, మద్దాల మణికుమార్, వివిధ శాఖల అధికారులు, వీర మహిళలు కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం కొత్త జిల్లాపై మహిళలకు ఎంపీడీవో కుమార్ అవగాహన..



**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 01:** మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యం లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు కొత్త జిల్లా
కొత్త సంవత్సరం ప్రగతికి నాంది అనే విషయం పై ప్రజల లో చైతన్యం కలిగించే విషయమై ఎంపీడీవో కుమార్ అవగాహన కల్పించారు .
కొత్త జిల్లా పోలవరం వలన పరిపాలన పరంగా మంచి అభివృధి చెందే అవకాశం ఉన్నదని మహిళలకు తెలియజేశారు. గతంలో పాడేరు వెళ్లి మన సమస్యలు చెప్పుకొని తిరిగి వచ్చేశీదుకు చాలా వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్ళమని, ఇప్పుడు ఆ విధమైన దూరం తగ్గి మన సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని ఎంపీడీవో తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లోని మౌలిక సదుపాయాలు కూడా వేగంగా నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఉందని ఎంపీడీవో తెలిపారు. . అంతే కాకుండా జిల్లా అధికారులు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉండటం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం, బి.అప్పారావు సీసీలు వివో ఏ లు డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 2025 లో మేలు కంటే చెడ్డ ఎక్కువ జరిగింది. ఈ ఏడాది ఐనా మంచి జరగాలి అని కోరుకుందాం.

* మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 01.**నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ కొట్టు సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించారు.తాడేపల్లిగూడెం నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు లో హోరెత్తిన అభిమానులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లికి వందనం ఎంత మంది కీ ఇచ్చారు
మేము అమ్మఒడి పథకం ఎంత మంది కీ ఇచ్చాము చెప్పండి
సాక్షాత్తు మహాత్మా గాంధీ పేరు తీసి వేస్తున్నారు ఉపాధి హామీ పథకం కింద నిధులు కశ్మీర్ నుండి కన్య కుమారి వరకు వస్తాయి.ఒక్కటి తారీకు మీరు ఇచ్చేది ఏమైనా ఉంటే పెన్షన్ మా ప్రభుత్వం లో అడవుల్లో ఉన్న హాస్పిటల్ లో ఉన్న వాలింటర్స్ పట్టుకెళ్ళి ఇచ్చారు.మిలా పేపర్ లో మీడియా లో భజన చేయడం చేత కాలేదు. మంకీ బాత్ అంటారు దేశ ప్రధానికి ఆంధ్ర ప్రదేశ్ సమస్యలు అక్కరలేదా
రెడ్ బుక్ రాజ్యాంగ గురించి మాట్లాడారా మీరు చెప్పిన పద్దతి వేరు వీళ్ళు చేసేది వందల కోట్ల భూమి తో సహా ప్రవైట్ వారు కీ దారా దత్తం చేస్తున్నారు. పరిపాలన గాలికి వదిలేశారు.మీరు చేసేది కమిషన్ కోసం మద్యం దుకాణాలు కోడి పందేలు లే అవుట్ లో దందాలు మేము మిలా భజన చేయించు కోలేదు మా నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు వలె ప్రజలు కోసం పరితపించారు.2025 లో మేలు కంటే చెడ్డ ఎక్కువ జరిగింది.కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఘనంగా లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు జన్మదిన, నూతన వేడుకలు.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 01.**సామజిక సేవకు చిరునామా పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అని పలువురు వక్తలు పేర్కొన్నారు స్థానిక రామారావు పేట లో పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ నాయకులు లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు పుట్టినరోజున పేరిచర్ల ఫౌండేషన్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగాయి. ఫౌండేషన్ డైరెక్టర్ ముదునూరి శివరామ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. పేదలకు రగ్గులు పంచారు పేరిచర్ల ఫౌండేషన్ స్థాపించి 14 సంవత్సరం ఐన సందర్భంగా చైర్మన్ పుట్టినరోజు పురస్కరించుకొని వేద పాఠశాలకు ఇతర ఆలయాలకు విరాళం అందించారు. వృద్దులకు పళ్ళు..రగ్గులు రైస్ బ్యాగ్స్ అందించారు ఈకార్యక్రమ శీ లో మాజీ మున్సిపల్ చైర్మన్ యెగ్గిననాగబాబు.లయన్స్ పూర్వపు గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు బీవీర్ కళా కేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకటరామారావు విశ్వ సాహితీ కళా వేదిక ఫౌండర్ కొల్లి రామావతి మానవత అధ్యక్షులు రాజేంద్ర.వాకర్స్ క్లబ్ అధ్యక్షులు మానేపల్లి కిరణ్ కుమార్ డైమండ్స్ లయన్స్ అధ్యక్షులు మద్దుకూరి మెహర్ ప్రసాద్ లు మాట్లాడుతూ పేరిచర్ల ఫౌండేషన్ సేవలు పేదప్రజలుకు అందుతున్నాయి అని స్వంత ఖర్చుతో చేస్తున్న ఈ సేవలు స్ఫూర్తి దాయకం అన్నారు.
ఈ కార్యక్రమం లో కనక మహాలక్ష్మి ఆలయం చైర్మన్ లయన్ కాళ్ళ గోపికృష్ణ..చెన్న రెడ్డి సతీష్. తానింకి హరిబాబు ఆకుల సతీష్. ఆరేపల్లి ఉమా మహేశ్వర రావు మృతంజయ కుమార్ గాజుల మురళీ కృష్ణ. సుంకర శ్రీనివాస్ యస్ వి.సి సత్తిబాబు.తమ్మాబత్తుల సత్యనారాయణ దంగేటి ముఖర్జీ.రెడ్డి సత్యనారాయణ దాసరి వెంకటేశ్వర రావు ఆంజనేయ స్వామి గాయిత్రి పురోహిత సంఘ



సభ్యులు కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం కమిటీ..ఉమా రామ లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ అయ్యప్పఆలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు
తదితరులు మాట్లాడారు...

నూతన సంవత్సరం లో పేరిచర్ల ఫౌండేషన్.డైమండ్స్ లయన్స్ క్లబ్ సేవలు విస్తృత పరుస్తామని అన్నారు.
ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

# కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.



తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ఎన్డీఏ కూటమి నేతలు

కేంద్రమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, కలెక్టర్ నాగరాణి.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 01.**నూతన ఆంగ్ల సంవత్సరం సందడి భీమవరంలోని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ క్యాంపు కార్యాలయం వద్ద మిన్నంటింది. గురువారం ఉదయం నుండే జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శివ నారాయణ రెడ్డిలు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డ్ చైర్మన్ వలవల బాబ్జి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. వీరితోపాటు జిల్లాలోని పలువురు ఆర్డీవోలు, డీఎస్పీలు, సిఐలు, తహసీల్దార్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ అందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు.

# నూతన సంవత్సరంలో జనసేనకే జయం-సువర్ణ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 1.**నూతన సంవత్సరంలో జనసేన పార్టీకి అంతా మంచి జరుగుతుందని ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని నియోజకవర్గంలోని గోపాలపురం దేవరపల్లి నల్లజర్ల ద్వారకాతిరుమల మండలాలకు చెందిన జనసేన నాయకులు గురువారం సువర్ణ రాజుకు శాలువా లు కప్పి, పుష్ప గుచ్చాలు చేతికి ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు జన సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. నల్లజర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు చోడసాని బాపిరాజు, కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, నల్లజర్ల సొసైటీ డైరెక్టర్ గుడిసేశివకృష్ణ, గుండా బత్తుల వరుణ్ కుమార్, ఉన్నమట్ల రమేష్, సాయి తేజ, శివప్రసాద్, ద్వారకాతిరుమల మండలానికి చెందిన సాయి సుధాకర్, మహంకాళి, కే నాగేశ్వరరావు తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# భారీ గజమాలతో ఎమ్మెల్యే బత్తుల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అడపా శ్రీనివాస్ టీం..



-- బూరుగుపూడి గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీతో

**కోరుకొండ, పెన్ పవర్,జనవరి 1:** రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బూరుగుపూడి గ్రామం నుండి భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకల్లో భారీ గజమాలతో రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్ టీం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు సత్కరించారు. ఈ సందర్భంగా జనసైనికులు అడపా శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కట్ట వీర సూరి, చిన్న బుజ్జి,సాయి,కన్నబాతులు యేసు, మోలేటి తిరుమూర్తులు, కాటేటి ప్రసన్న,సూర్య, రాజానగరం నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బత్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము..

**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 1:** రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు చిరు సత్కారం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అడపా వీరబాబు, దోసకాయల పల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో కూటమి ప్రభుత్వం తో మరింత అభివృద్ధి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 01.** తెలుగుదేశం పార్టీ కార్యాలయం (బాబ్జి గారి ఇంటి వద్ద) నూతన సంవత్సర వేడుకలు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అద్యరియలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంధం సతీష్ కార్యకర్తలు సమక్షంలో న్యూ ఇయర్ కేక్ ని కట్ చేయడం జరిగింది అలాగే జగన్నాధపురం తెలుగుదేశం నాయకుడు సమక్షంలో న్యూ ఇయర్ క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కార్మిక బోర్డు చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ వలవల బాబ్జి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, పట్టణ ,రూరల్ , పెంటపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేరాలు తగ్గాయి , రోడ్డు ప్రమాదాలు పెరిగాయి

* సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి
* వార్షిక నివేదిక వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 1**



తూర్పుగోదావరి జిల్లాలో గత సంవత్సరం కన్నా 2025 లో అన్ని రకాల నేరాలు12 శాతం తగ్గాయని, రోడ్డు ప్రమాదాలు 14 శాతం పెరిగాయని, 335 మందినే మృతి చెందారని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ తెలిపారు. ఈ సంవత్సరంలో శారీరక నేరాలు 697, ఆస్తి నేరాలు 928, స్త్రీలపై నేరాలు 727 , పోక్స్ నేరాలు 110, రోడ్డు ప్రమాదాలు 833, నమ్మక ద్రోహ కేసులు 302 , నార్కోటిక్ 52 ,ఎస్సీ ఎస్టీ కేసులు 64, సైబర్ నేరాలు 123 జరిగాయన్నారు.
స్థానిక జాంపేట పోలీస్ కన్వెన్షన్ హాల్లో ఎస్ పి అధ్యక్షతన జరిగిన వార్షిక నేర నివేదిక వివరాలు తెలుపుతూ, చిన్న చిన్న గొడవలు వల్ల జరిగిన హత్యలు 27 జరిగాయన్నారు. కొవ్వూరులో జరిగిన హత్యా కేసు చేదన లో ప్రతిభ కనబరిచిన కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయిలో ఏబిసిడి అవార్డు లభించిందన్నారు. రాత్రిపూట దొంగతనాలు 17 శాతం పెరిగాయని, 465 కేసులు చేదించామని, రూ .4కోట్ల రూపాయలు విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నమని, తరాష్ట్ర నేరస్థులను అరెస్టు చేశామని తెలిపారు. రూ. 7 కోట్ల 80 లక్షల చోరి కి గురికాగా, రూ మూడు కోట్ల 78 లక్షలు రికవరీ చేశామన్నారు. 4.735 కిలోల బంగారం 233 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నమన్నారు. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు నుంచి వచ్చిన చైన్ చేసర్లు 11 కేసుల్లో 40 లక్షల బంగారు ఆభరణాలుస్వాధీనం చేసుకొని ఆరుగురు అంతరాష్ట్ర ఇరాని గ్యాంగ్ ను అరెస్టు చేశామన్నారు. మహిళలపై నేరాలు 727 జరగగా, , పిల్లలపై 110 నేరాలు జరిగాయ న్నారు. ఈ సంవత్సరం అత్యాచార కేసులు 54 జరగగా, వాటిలో 18 సంవత్సరాల లోపు పిల్లలు ప్రేమించి పెళ్లి చేసుకుని మోసం చేసిన 42 ఉన్నాయన్నారు.20 25 లో 141 మంది బాలికలు, 22 మంది బాలురు తప్పిపోగా వారిలో నలుగురు బాల,బాలికలు మినహా, మిగతావారిని గుర్తించామన్నారు.46వేల 171 మంది శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకున్నారనిన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించిన 57 వేల మందిపై కేసు నమోదు చేసి న జరిమానాలు విధించామన్నారు. మన్నారు. జిల్లాలో గంజాయి కేసులను 51 నమోదు చేశామని 3000 కేజీలను, 65 వాహనాలను స్వాధీనం చేసుకుని. 180 మంది నిందితులను అరెస్ట్ చేసామన్నారు. జిల్లాలో సైబర్ క్రైమ్ లు గత సంవత్సరం కన్నా తగ్గాయని, ఈ సంవత్సరం 71 కేసులు నమోదు చేయాగా, రూ.1.34 కోట్ల రూపాయలు నష్టపోవడం జరిగిందన్నారు. జిల్లాలో వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పి మెమొంటోలుఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

# మా ఏడుపులు పెడబొబ్బలే కాదు మా విజయగాథలూ వినండి.

పూలేఅంబేద్కర్ ఆశయ సాధన సమితి




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 1:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో గురువారం పూలే అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలోస్వేచ్ఛసమానత్వంఆత్మగౌరవం కోసం కేవలం 500 మంది మహర్ సైనికులు 28,000 మంది పీష్వా సైన్యాన్ని ఎదుర్కొని చరిత్ర ను గుర్తు చేసుకుంటూ నినాదాలు చేశారు. పూలే అంబేద్కర్ ఫౌండర్ మంగం లక్ష్మణరావు మాట్లాడుతూ,
తరతరాలుగా దేశ సంపదను స్వాధీనం చేసుకుని అసమానతల రాజ్యాన్ని నిర్మించిన మనువాద పీష్వా పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే భీమా కోరేగావ్ విజయగాథ.1818 జనవరి 1న, మహారాష్ట్రలోని భీమా నది ఒడ్డున కోరేగావ్ వద్ద,
స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం కోసం,కనీసం నీరు, ఆహారం కూడా సరిగా లేని పరిస్థితుల్లో
కేవలం 500 మంది మహర్ సైనికులు,28,000 మంది క్రూరమైన పీష్వా సైన్యాన్ని ఎదుర్కొని,చరిత్ర సృష్టించారు.
సైన్యంలో చేర్చుకోకుండా, అణచివేత, దుర్మార్గ చట్టాలు,
పశువులకన్నా హీనంగా చూసిన పీష్వా రాజ్యానికి వ్యతిరేకంగా
బ్రిటీష్పీష్వా ఆధిపత్య పోరులో బ్రిటీష్ సైన్యంలో చేరిన మహర్ సైనికులు తమ ఆత్మగౌరవాన్ని తిరిగి సంపాదించుకున్న
అమర విజయమే భీమా కోరేగావ్ యుద్ధం.ఇది ఓ యుద్ధం మాత్రమే కాదు అణచివేతకు వ్యతిరేకంగా లేచిన దళితుల ఆత్మగౌరవ విప్లవం అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పూలే అంబేద్కర్ ఆశయ ఆసాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విదేశీ భవన ముఖద్వారంతో బాబా ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

* ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ జనవరి 1:**నగరంలో నూతనంగా జెమినీ గ్రౌండ్లో విదేశీ భవన (పారన్ కంట్రీ ) ముఖ ద్వారంతో ఏర్పాటుచేసిన ఏర్పాటు బాబా ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఈనెల 5వ తేదీ నుంచి నగర ప్రజలను అలరించనున్నది. బుధవారం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎగ్జిబిషన్ జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ సంవత్సరం నూతన సంవత్సరంలో పండగ వాతావరణం లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను సందర్శించడం ద్వారా నగర ప్రజలకు దైనిందిన జీవితంలో తట్టుకొని ఒత్తుడి లకతీతంగా ఆహ్లాదం కలిగిస్తోందన్నారు. ఎగ్జిబిషన్లో జయంట్ వీల్ , క్రొకోడైల్ , క్యాటర్ పిల్లర్, విదేశీ, స్వదేశీ వంటకాలు, ఫాన్సీ, ఫ్యాషన్, రోల్డ్ గోల్డ్, ఇత్తడి ఐటెంలు, మంచు ప్రపంచం( స్నో వరల్డ్) ఆహ్లాదకరమైన ప్రదర్శనలతో నగర ప్రజలను ఆకట్టుకుంటుందని పల వేరే పడిందా ఎగ్జిబిషన్ అధినేత సుధాకర్, శ్రీనివాసులు తెలిపారు.

## ముద్రగడ ఇంట అంబరాన్ని అంటిన నూతన సంవత్సర వేడుకలు.

* వైసీపీ నాయకులు అభిమానులతో కిక్కిరిసిన ముద్రగడ స్వగృహం.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 1:** మాజీ మంత్రి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఇంట నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గంతోపాటు, పిఠాపురం, జగ్గంపేట నియోజకవర్గాల నుండే కాకుండా గత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి తమ అభిమాన నాయకుడు ముద్రగడకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు ముద్రగడ అభిమానులు భారీగా తరలి వచ్చి ముద్రగడ తో పాటు,ఆయన కుమారుడు ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబుకు పూల మాలలు,పూల బొకెలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ముద్రగడ అభిమానులు భారీగా కిర్లంపూడి తరలి రావడంతో ముద్రగడ స్వగృహం జనసంద్రంగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ముద్రగడ అభిమానులు కిర్లంపూడి తరలి రావడంతో ముద్రగడ ఇంటి ఎదురుగా వున్న కిర్లంపూడి,సామర్లకోట ప్రధాన ఆర్ అండ్ బి రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది.దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కిర్లంపూడి ఎస్సై,జి సతీష్ ఆధ్వర్యంలో కిర్లంపూడి పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ తమకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రత్తిపాడు నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూల నుండి వచ్చిన వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, తమ అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## తామరాడ గ్రామంలో కనకదుర్గమ్మకు 11వ మహా కుంభాభిషేకం.

**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 1:**కిర్లంపూడి మండలం. తామరాడ గ్రామంలో ఎలానది తీరాన వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి గురువారం మహా కుంభాభిషేకం భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ఘనంగా నిర్వహించారు. 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సుమారు 250 మంది మహిళలు కలశాలతో గ్రామ పురవీధులలో గుండా తప్పిడి గుళ్ళ,గరగలు, బుట్ట బొమ్మలు వివిధ వేషధారణతో అమ్మవారిని పల్లకి సేవలో ఊరంతా ఊరేగించారు.అనంతరం అమ్మవారికి మహా కుంభాభిషేకం నిర్వహించారు వేద పండితులు దేవరభొట్ల రాజా కుమారులు గరుడ మూర్తి, కృష్ణ ,కర్రి శ్రీనివాస్ రామాదేవి దంపతులచే వివిధ పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు రాక కోసం భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తామరాడ, రామచంద్రపురం,గోనేడ,పాలెం తోపాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి



అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## పెన్ పవర్ పత్రిక నూతన క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం




**కొత్తపేట, పెన్ పవర్, జనవరి1;**దశాబ్దం పైగా సుమారు 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని విజయవంతంగా తన గమ్యాన్ని కొనసాగిస్తున్న పెన్ పవర్ పత్రిక ప్రజలకుప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ విశేష సేవలు అందిస్తోందని ఆలయ ఈ.వో. దారపురెడ్డి సురేష్ బాబు,మాజీ చైర్మన్ చింతం కృష్ణమోహన్ ప్రశంసించారు.మందపల్లిలో గురువారం నిర్వహించిన పెన్ పవర్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమైందని, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు కీలక బాధ్యత వహిస్తున్నాయన్నారు.ముఖ్యంగా శ్రీ మందేశ్వర స్వామి దేవాలయం,మందపల్లి సంబంధిత అంశాలను నిరంతరం ప్రచారం చేస్తూ పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా కథనాలు ప్రచురించడం
అభినందనీయమన్నారు.పత్రికలకు,జర్నలిస్టులకు స్వేచ్ఛ అత్యంత అవసరమని,ఎవరికి భయపడకుండా నిర్భయంగా,నిస్సంకోచంగా నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాల్సిన బాధ్యత పాత్రికేయులపై ఉందని తెలిపారు.ప్రజల ఆదరాభిమానాలతో విశ్వసనీయమైన సమాచారాన్ని అందిస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడిని తీసుకొచ్చిన పత్రికగా పెన్ పవర్ నిలిచిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పత్రిక ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొని పెన్ పవర్ పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు.

## కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**కొవ్వూరు, పెన్ పవర్, జనవరి 1:**కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. గురువారం కొవ్వూరులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు ప్రజలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకించి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
అదే విధంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి, కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన సామాన్య ప్రజలు, మహిళలు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరితో ఎమ్మెల్యే ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 అందరికీ సత్ఫలితాలు ఇచ్చే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. కేంద్ర సహకారం, సీఎం, డిప్యూటీ సీఎంల నాయకత్వంలో 2026లో కూటమి ప్రభుత్వం మెరుగైన సేవలందిస్తుందని తెలిపారు. చేసే ప్రతి పనిలో అందరికీ విజయం చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. 2025 లో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో నూతన అధ్యాయానికి తెరతీసిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని తద్వారా కోట్లాదిమంది ప్రజలకు లబ్ధి చేకూర్చామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఈ ఏడాదిలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. 2047 నాటికి కేంద్రంలో వికసిత్ భారత్ ను, రాష్ట్రంలో స్వర్ణాంధ్రప్రదేశ్ ను సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## జగ్గంపేటలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 1:** నూతన సంవత్సర వేడుకలు గురువారం జగ్గంపేటలో ఘనంగా జరిగాయి. రాజకీయ పార్టీల నాయకుల ఇళ్ల వద్ద కార్యకర్తల సందడి నెలకొంది. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయంలో జగ్గంపేట తహసీల్దార్ జెవిఆర్ రమేష్ కు డిటి పార్థసారథి, రీసర్వే డిటి నాగేశ్వరరావు, ఆర్ఐ నాయుడుబాబు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్చాలు అందజేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావుకు పోలీస్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ కు సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ బొల్లినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన స్టాలిన్ బాబు

**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 01:** కిమ్స్- సన్ షైన్ మరియు బొల్లినేని వైద్య సంస్థల అధినేత డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావును వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు నేలపూడి స్టాలిన్ బాబు హైదరాబాదులోని కిమ్స్ ఆస్పత్రిలోని ఆయన చాంబర్లో మర్యాద పూర్వకం గా కలిసి జన్మదిన మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
తెలుగు రాష్ట్ర ప్రజలకు ఆయన అందిస్తున్న వైద్య సేవలను స్టాలిన్ బాబు ఈ సందర్భంగా కొనియాడారు. రాజమండ్రి బొల్లినేని ఆస్పత్రిలో అనేకమంది డాక్టర్ అంబేద్కర్ కోనసీమ నిరుపేదలకు గుండె సంబందిత శస్త్ర చికిత్సలు నిర్వహించడం అభినందనీయం అని స్టాలిన్ బాబు అన్నారు.



## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి జెకెసి చైర్మన్ చేయూత.

**కూనవరం,పెన్ పవర్,జనవరి 1.**మండల కేంద్రంలో శివాలయం వీధి నందు నివసిస్తున్న వేములపల్లి రామారావు తాటాకు ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం కావడంతో సర్వం కోల్పోయాడు.




ఇల్లు దగ్ధం కావడంతో ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, దుస్తులతో కాలిపోవడంతో సర్వం కోల్పోయాడు.ఈ సంఘటనను జేకేసి ట్రస్ట్ చైర్మన్ జమల్ఖాన్ కు గ్రామ పెద్దలు చరవాణితో సమాచారాన్ని ఇవ్వడంతో బాధితుడైన వేములపల్లి రామారావు కుటుంబానికి హార్దిక సాయం 5వేలు నగదు,50 కేజీల బియ్యం,దుప్పట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ యడవల్లి భాస్కర్, పోడియం అప్పారావు,చెలికాని ఉమామహేశ్వరరావు,తలగాని నాగరాజు,ట్రస్ట్ సభ్యులు ఎస్ కె షాజహాన్,సాల్మన్,రాజు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో జనవరి 2 నుంచి 9 వరకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**రాజకీయ పార్టీ పేర్లు, లోగోలు తొలగించి ఏపీ ప్రభుత్వ ఎంబ్లమ్తో జారీ : తహశీల్దారు జి.ఆర్.ఠాగూర్**

**కాజులూరు, పెన్ పవర్, జనవరి 1:**ఏపీ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదారు పాసు బుక్స్ యాక్ట్1971, 6వ సర్వే నిబంధనల ప్రకారం భూహక్కు పత్రాల స్థానంలో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేయనున్నట్లు కాజులూరు తహశీల్దారు కార్యాలయం సర్క్యులర్ జారీ చేసింది. సీసీఎల్ఏ ఆదేశాల మేరకు జనవరి 2 నుంచి 9, 2026 వరకు కాజులూరు మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ గ్రామసభల ద్వారా ఈ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు ఠాగూర్ తెలిపారు.రాజకీయ పార్టీల పేర్లు, లోగోలు తొలగించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంబ్లమ్తో ముద్రించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను గ్రామసభలలో పంపిణీ చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనవరి 2నుంచి 09 వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహించాలి. ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను సంబంధిత పట్టాదారుల భూమి వివరాలతో సరిపోల్చి జాగ్రత్తగా తనిఖీ చేయాలని సూచించారు. లబ్దిదారుల బయోమెట్రిక్ ప్రామాణీకరణ (ఐరిస్ / ఫేషియల్) ద్వారా మాత్రమే కొత్త పాసు పుస్తకాలు పంపిణీ చేయాలని, ఇందుకు అవసరమైన పరికరాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని తెలిపారు.పంపిణీ ప్రక్రియను వీఆర్ఓలు ఆన్లైన్ ఇ-కెవైసి అప్లికేషన్ ద్వారా నిర్వహించా ల్సి ఉండగా, లబ్దిదారుల నుంచి సరైన రసీదులు తీసుకుని ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. పాత భూహక్కు పత్రాలను తప్పనిసరిగా తిరిగి సేకరించాలని పేర్కొన్నారు.పునఃసర్వే చేసిన గ్రామాలలో ఈ పంపిణీపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు తదితర సంబంధిత వాటాదారులకు ముందుగానే షెడ్యూల్ తెలియజేయాలని తహశీల్దారు సూచించారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

## పలువురు మంత్రులను కలిసిన చిన్న బాబు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 01;**శ్రీకాకుళం ఎంపీ,పౌర విమానయాన శాఖ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహననాయుడు,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడుని ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత ఈదల చిన్నబాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంత్రుల స్వగృహాల వద్దకు చిన్నబాబు చేరుకుని వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ తమకు కేటాయించిన శాఖల నుంచి రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, ఈ కూటమి ప్రభుత్వంలో మన రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు పిఎం నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చాలా కృషి చేస్తున్నారని తెలిపారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సినీ హీరో సంతోష్ శోభన్



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 1:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దివ్య దర్శనం చేసుకుంటున్నారు. ఇంగ్లీష్ నూతన సంవత్సరం శు భ సందర్భంగా గురువారం యువ సినీ హీరో సంతోష్ శోభన్ తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, నూతన సంవత్సర ఆరంభంలో వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో అందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు.

## కిర్లంపూడి మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు.



**కిర్లంపూడి, పెన్ పవర్,జనవరి 1:**కిర్లంపూడి మండలంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కు జనసేన పార్టీ నాయకులు, పలువురు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కేంద్రంమైన కిర్లంపూడిలో జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ కుమారుడు తోట తరుణ్ కు భారీ సంఖ్యలో అభిమానులు తరలి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు చదలవాడ బాబి స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బాబి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి బాబీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగబాబు అభిమానులు భారీగా తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

తామరాడ గ్రామంలో టిడిపి నాయకులు అనుకుల శ్రీకాంత్ స్వగృహంలో జరిగిన వేడుకలకు ఆయన అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలను పరిష్కరించుకుని పలు శాఖల అధికారులు,ఆయా శాఖల కార్యాలయాలు సిబ్బంది బావిశెట్టి హరికృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## అంబాజీపేట లో వైభవంగా అయ్యప్పస్వామి పడి పూజ



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 01**:పద్దెనిమిది మెట్లు మెట్టు, మెట్టుకు ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ
అయ్యప్ప స్వామి పడిపూజ గురువారం వైభవంగా నిర్వహించారు. స్థానిక సత్యసాయినగర్ కు చెందిన పెదమల్లు శ్రీ నివాస వెర్రియ్య గుప్త, శశికళ దంపతులు వారి కుమారుడు సాయి తేజ కన్నే స్వామి చే అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. అమలాపురం కు చెందిన 47 సార్లు అయ్యప్ప మాల ధరించి శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని అమలాపురం నుండి శభరిమల వరకు రథ పాదయాత్ర నిర్వహించిన . మాన్యశ్రీ కోన వెంకట్రాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో గురుస్వాములు, గంట స్వాములు, కన్నే స్వాములు పాల్గొన్నారు. పడి పూజా కార్యక్రమం అనంతరం ఇసుకపూడి గ్రామానికి చెందిన రాజేష్ భజన బృందం చే అయ్యప్ప స్వామి భజన నిర్వహించారు. శబరిమల అయ్యప్ప ఆలయ నమూనాను ఏర్పాటు చేసారు. దీంతో సత్యసాయినగర్ లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అయ్యప్ప భజన గీతాలను భక్తిశ్రద్ధలతో ఆలపించారు. అనంతమ భక్తులకు వడి ఏర్పాటు చేసారు.

## వాడపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు

**కొత్తపేట, పెన్ పవర్, జనవరి01;**వాడపాలెంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహం వద్ద నూతన సంవత్సరం సందర్భంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే కార్యాలయానికి తరలివచ్చి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వరకు సమర్థవంతంగా తీసుకెళ్తోందని తెలిపారు. ఈ పాలనకు ప్రజలంతా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో సాగుతూ, కొత్తపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కలెక్టర్ షణ్మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 01 :**
కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం ఆనందోత్సాహాలతో, పరస్పర శు భాకాంక్షలతో ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు అధికారులు,ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమిష్టి భాగస్వా మ్యంతో కాకినాడ జిల్లా అన్ని రంగాల్లో పురోగమించి దేశ, రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విపర్తి వేణు గోపాలరావు,జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డీఆర్వో జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, కె.శ్రీరమణి,కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సమాచార శాఖ నూతన డీడీ ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. జిల్లాకు చెందిన పలు ఉద్యోగ సంఘాల నాయకులు, రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు, ప్రజలు, ఉపాధి శ్రామికులు పెద్దఎత్తున పాల్గొని జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు, పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, టవల్స్ తదితర వస్తువులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నవరం దేవస్థానం పురోహితులు, వేద పండితులు కలెక్టర్‌కు వేద ఆశీర్వచనాలు పలికారు. అనంతరం రాయుడుపాలెం ఉమా మనోవికాస కేంద్రం చిన్నారులు, సామర్లకోట గజపతి నగర్‌లోని సిరి మానసిక దివ్యాంగుల పాఠశాల చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి చిన్నారులతో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో,ఆనంద సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొత్త ఆలోచనలు, ఆశయాలతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆయన కాంక్షించారు.

కాకినాడ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలనే ఉద్దేశంతో తన విజ్ఞప్తి మేరకు జిల్లాలోని దాతలు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికవేత్తలు, అధికారులు, ఉద్యోగ సంఘాలు, ప్రజలు ఔదార్యంతో ముందుకు వచ్చి చెక్, డీడీ, క్యూ.ఆర్.కోడ్, వస్తు రూపంలో సుమారు రూ.30 లక్షల విరాళాలు అందజేశారని తెలిపారు. ఈ సదాశయ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ విశ్రాంత డీడీ దాసరి నాగార్జునకు ఘన సత్కారం



పదవీ విరమణ సందర్భంగా దుశ్శాలువాతో గౌరవించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 01 :**డిసెంబర్ 31న సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసిన దాసరి నాగార్జునను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా దుశ్శాలువాతో ఆయనను ఘనంగా గౌరవించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, సమాచార పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన దాసరి నాగార్జున ఉత్తమ సేవలు అందించారని ప్రశంసించారు. కాకినాడ జిల్లాలో రెండున్నర సంవత్సరాల పాటు జిల్లా అధికార యంత్రాంగం, మీడియా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతర జీవితం కూడా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి రామచంద్ర రావు, డివిజనల్ పీఆర్ఓ పి.రవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.బాబూరావు, పీఆర్ఓ ఎస్.అజయ్, ఫోటోగ్రాఫర్ సీహెచ్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారిపై ప్రత్తిపాడు ఎస్సై దాడి.

**-నలుగురు అరెస్ట్,2550రూపాయలు స్వాధీనం**

**కిర్లంపూడి,పెన్ పవర్,జనవరి 1:** పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడమే కాకుండా, 2550 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్తిపాడు ఎస్సై, ఎస్ లక్ష్మీకాంతం తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ప్రకారం ధర్మవరం సమీపంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో కలసి వెళ్లి పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.2550 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై,ఎస్ లక్ష్మి కాంతం తెలిపారు. మండల పరిధిలో కోడి పందాలు,గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై, లక్ష్మీకాంతం హెచ్చరించారు.



## 2026 ప్రజలకు శాంతి, అభివృద్ధి తీసుకురావాలి: చిర్ల జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 1:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి 2026 సంవత్సరం ప్రజలకు ఆరోగ్యం, ఆనందం, శాంతి, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా గోపాలపురంలోని ఆయన నివాసం వద్ద సంబరాలు అంబరాన్ని అంటిన విధంగా ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజకీయ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలు వేలాదిగా తరలివచ్చి చిర్ల జగ్గిరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026 నూతన సంవత్సరం ప్రజల పాలనకు, ప్రజాస్వామ్య విలువలకు మరింత బలాన్నిచ్చే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, ప్రజల పక్షాన నిలబడి ప్రతి ఇంటికీ న్యాయం చేకూర్చే దిశగా ముందుకు సాగుతుందని చిర్ల జగ్గిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల నమ్మకమే పార్టీకి బలమని, ప్రజల ఆశయాలే తమకు మార్గదర్శకమని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేళ ప్రజలందరికీ సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ఆయన ఆకాంక్షించారు.

## రేషన్ కార్డుదారులకు చెక్కి గోధుమ పిండి పంపిణీ ప్రారంభం

* రూ.20కే కిలో గోధుమ పిండి అందుబాటులోకి పౌర సరఫరా సంస్థ చైర్మన్ తోట సుదీర్



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 01 :**రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు ప్రతినెల బియ్యం, నిర్దేశిత జిల్లాలలో రాగులు, జొన్నలు ఉచితంగా, చెక్కరను సబ్సిడీ ధరలపై రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 01-01-2026 నుండి కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ముఖ్య కేంద్రాలతో పాటు కాకినాడ పట్టణంలోని రేషన్ కార్డు దారులకు ఒక్కో కార్డుకు ఒక కిలో చొప్పున చెక్కి గోధుమ పిండిని కేవలం రూ.20 ధరకు పంపిణీ చేయడం ప్రారంభించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా సంస్థ చైర్మన్ గౌరవ తోట సుదీర్ గారు కాకినాడ చౌక దుకాణాల ద్వారా కార్డుదారులకు చెక్కి గోధుమ పిండిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహిరంగ మార్కెట్లో చెక్కి గోధుమ పిండి ధర కిలోకు రూ.45 నుండి రూ.80 వరకు ఉండగా, రేషన్ దుకాణాల ద్వారా కేవలం రూ.20కే అందించడం జరుగుతోందని తెలిపారు. బహిరంగ మార్కెట్ ధరలతో పోలిస్తే చాలా తక్కువ ధరకు ఈ పిండిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని, కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చెక్కి గోధుమ పిండిలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, ఆహార తంతు, బీకాంప్లెక్స్ విటమిన్లు, ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉండి శరీరానికి దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయని, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని తెలిపారు. అలాగే రక్తహీనత నివారణకు, గుండె ఆరోగ్యం, డయాబెటిస్ నియంత్రణ, ఎముకల బలాన్ని కాపాడటానికి ఇది ఎంతో ఉపకరిస్తుందని చెప్పారు. పూర్తి గోధుమ పిండితో తయారైన ఆహారం అన్ని వయసుల వారికి అనుకూలమైన ఆరోగ్యకరమైన పోషకాహారమని ఆయన వివరించారు. ఈ ప్రారంభ సమావేశంలో కాకినాడ జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.ఎస్.ఎస్. సత్యనారాయణ రాజు, పౌర సరఫరా ఉప తహసిల్దార్ శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు స్వామి, సత్య, రెడ్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సరం2026 వేడుకలు

**నూతన సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి : జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్**

**కాకినాడ, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్, జనవరి 1 :**నూతన సంవత్సరం2026ను పురస్కరించుకుని కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ మరియు ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్పీ కేక్ కట్ చేసి పోలీస్ అధికారులు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బి, ఏఆర్ విభాగం అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అలాగే జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు హాజరై జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, “నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, జిల్లా ప్రజలకు మరింత సమర్థవంతమైన, ప్రజానుకూల సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలి” అని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా,క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్డిపిఓ దేవరాజ్ మనీష్ పాటిల్ ,ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, పెద్దాపురం ఎస్డిపిఓ డి. శ్రీహరి రాజు, ఏఆర్ డీఎస్పీ వి. శ్రీహరిరావు, ఆర్ఐలు, సీఐలు, ఏఆర్ ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఎస్బీ సిబ్బంది మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఈ నెల 13, 14, 15 తేదీల్లో కోనసీమ సంక్రాంతి ఉత్సవ్2026



**కోటిపల్లి రేవు ఫెర్రీలో ఘనంగా లోగో ఆవిష్కరణ : మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం/కే. గంగవరం, పెన్ పవర్,జనవరి 1** :సంతోషాలకు స్వర్గసీమ, ఆనందాలకు చిరునామా మన కోనసీమ అనే నినాదంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో రామచంద్రపురంలోని వి.ఎం. కళాశాలలో కోనసీమ సంక్రాంతి ఉత్సవ్2026 నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.ఈ సందర్భంగా కోటిపల్లి రేవులోని ఫెర్రీలో గోదావరి అందాల నడుమ కోనసీమ సంక్రాంతి ఉత్సవ్ లోగోను మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కలిసి ఘనంగా ఆవిష్కరించారు.కోనసీమ ప్రకృతి సౌందర్యం,గోదావరి మమకారాలు,మనసంస్కృతిసాంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ ఉత్సవాలు ప్రజలను ఎంతగానో అలరిస్తాయని,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమని పేర్కొన్నారు. గత సంవత్సరం కూడా ఇలాంటి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని గుర్తు చేశారు.ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, సంక్రాంతి తెలుగువారి పెద్ద పండుగ అని, ఈ పండుగకు కోనసీమ పెట్టింది పేరని అన్నారు.మన సంస్కృతి సంప్రదాయా లను చాటి చెప్పేలా, అన్ని వర్గాల ప్రజలను అలరించే విధంగా మూడు రోజులపాటు వివిధ రకాల పోటీలు, జబర్దస్త్ టీం షోలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారంతా సంక్రాంతి సందర్భంగా కోనసీమకు తరలివచ్చి పచ్చని ప్రకృతి ఒడిలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పప్పుల మసేను వెంకన్న, కర్రి చిట్టిబాబు, సలాది నాయుడు మాస్టర్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, రాజు, వసంత్, చీకట్ల సోమేష్, పెమ్మడి బీబీ సత్తిబాబు, సాపిరెడ్డి విశ్వనాథ బాలాజీ, గాలి మకర జ్యోతి, ఒప్పిశెట్టి నారాయణరావు, అవసరాల వెంకటరమణతో పాటు పలువురు జానపద కళాకారులు, విద్యార్థులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం ప్రజల ఇంట వెలుగులు నింపాలి..

* రాష్ట్ర ఖాదీ,పరిశ్రమల వైస్ చైర్మన్ కన్నబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 1:**కొత్త సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రజల ఇంట వెలుగులు నింపాలని రాష్ట్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు అన్నారు. ప్రత్తిపాడులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.కన్నబాబు ఇంటి వద్ద నియోజకవర్గంలోని కూటమి నాయకులు, ప్రముఖులు, ఉద్యోగులు, టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కన్నబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో పనిచేస్తున్నామన్నారు. అలాగే తాను వైస్ చైర్మన్ గా ఉన్న గ్రామీణ పరిశ్రమల బోర్డులో యువతకు స్వయం ఉపాధి పొందేందుకు గ్రామీణ పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేస్తానన్నారు. కొత్త సంవత్సరంలో యువత స్వయం ఉపాధి పొందేందుకు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన కోరారు. అనంతరం కూటమి నాయకులు, శ్రేణులు, ఉద్యోగుల తదితరులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనకు కొత్త సంవత్సరంలో శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి కన్నబాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వేడుకల్లో సర్పంచులు అమరాది వెంకట్రావు, టి. సుబ్బారావు, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, వనపర్తి నాగేశ్వరరావు, రొంగల సత్తిబాబు, పంది దొరబాబు, సొసైటీ డైరెక్టర్ మదినే వెంకన్న దొర,ఎంపీడీవో కుమార్ బాబు, ఏపీవో కుమార్ స్వామి, ఏపిఎం జి శ్రీనివాసరావు, వెలుగు సిసిలు వెంకట్ సత్యప్రసాద్, నూకరత్నం, డ్వాక్రా యానిమేటర్లు,
గ్రామపంచాయతీ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు, టిడిపి శ్రేణులు పోలిశెట్టి శ్రీను, పల్లా గోపి, మిరియాల శ్రీను, మదినే స్వామి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎ. వి.రమణ అధిక సంఖ్యలో కన్నబాబు అభిమానులు ఉన్నారు.?

## భక్తిశ్రద్ధలతో చింతలూరు వెంకన్నకు లక్ష తులసీ పూజ.

* భక్తులను విశేషంగా ఆకర్షించిన స్వామివారి అలంకరణ



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 01;**ధనుర్మాసం, పుష్య శుద్ధ త్రయోదశి సందర్భంగా గురువారం ఆంగ్ల నూతన సంవత్సరాది నాడు చింతలూరు ఉత్తరముఖ శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో భక్తులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో లక్ష తులసీ అర్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు చేసిన వరాహ స్వామి అలంకరణ విశేషంగా భక్తులను ఆకట్టుకుంది. స్వామివారిని తిలకించి వరాహమూర్తి గోవిందా అంటూ భక్తులు గోవింద నామస్మరణతో మారుమ్రోగించారు. అనంతరం స్వామివారికి లక్ష తులసి అర్చన, శాంతి కళ్యాణం నిర్వహించారు. ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అంబరాన్నంటిన నూతన సంవత్సరం2026 సంబరాలు

మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన అధికారులు, కూటమి శ్రేణులు



**రామచంద్రపురం, పెన్ పవర్, జనవరి 1:**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామచంద్రపురంలోని లలితా నగర్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి భారీ సంఖ్యలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తరలివచ్చారు.
ఉదయం నుంచే లలితా నగర్ గ్రౌండ్స్ జనసంద్రంగా మారగా, మంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి సత్యంలు హాజరైన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు స్వీకరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, అధికారుల కోసం మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ప్రేమపూర్వకంగా భారీ విందు (లంచ్) ఏర్పాటు చేయగా, వారి ఆప్యాయతకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి రామచంద్రపురం ఆర్డీఓ అఖిల, డీఎస్పీ రఘువీర్, అమలాపురం ఆర్డీఓ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
ఈ వేడుకల్లో జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, శలపాక సాగునీటి సంఘం అధ్యక్షులు తాడి రామారెడ్డి,మాధవరపు దొరబాబు,దేగల సత్యనారాయణమూర్తి, అంగర కృష్ణ,ఎస్ .ధనరాజు,అంగర శ్రీను, సలాది సాయిబాబు, కొల్లు వెంకటేశ్వరరావు,కొల్లు హనుమంతు, కోట తాతబ్బాయి, బొండా వెంకట నరసింహా నాయుడు, బొండా వెంకన్న, మేడిశెట్టి రవికుమార్, చందమామ వాసు, సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు, గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కవల నానాజీ, క్లస్టర్, బూత్, గ్రామ కమిటీల అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, డీసీలు, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా పాల్గొని మంత్రి సుభాష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## న్యూ ఇయర్ సందర్భంగా వికలాంగులకు ఫ్రూట్స్, స్వీట్లు పంపిణీ

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 01;**మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మురళీకృష్ణ సంస్థల అధినేత, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు గురువారం వికలాంగులకు ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే ఆయనకు వారంతా నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలతో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూ బాగుండాలని ఆయన ఆకాంక్షించారు. మీకు ఏ అవసరం వచ్చిన తన తలుపు తట్ట వచ్చునని ఆయన సూచించారు. అలాగే గ్రామ దేవత రావులమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం ప్రత్యేక దీక్ష చేపట్టి పనులు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



దాతలు ఎవరైనా ఉంటే తమ సహకారం అందించి ఈ నిర్మాణంలో పాలు పంచుకోవాలని ఆయన కోరారు.

## ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు



**కాకినాడ, పెన్ పవర్,జనవరి 01::**నూతన ఆంగ్ల సంవత్సరం2026 ప్రారంభాన్ని పురస్కరించుకుని కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆరాజేష్, కార్యదర్శి మోహన్, క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆరాజేష్, కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక, వృత్తి సంబంధిత కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నూతన సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా సిటీ ప్రెస్ క్లబ్ పేరిట ముద్రించిన కేలండర్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఆవిష్కరించామని, వాటిని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకొని అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిటీ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు సర్పంచ్ ఆధ్వర్యంలో



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 1**:నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా కాట్రేనికోన ఆయన స్వగృహంలో గురువారం రాజకీయ ప్రముఖులు, అధికారులు,నాయకులు, కార్యకర్తలు,సామాన్య ప్రజలు వెల్లువలా తరలివచ్చి సర్పంచ్ సుధాకర్ ను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సంతోషాన్ని అందించాలన్నారు.ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి
నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సహకారంతో గ్రామ అభివృద్ధికి, తాను శాయాశక్తుల కృషి చేస్తానన్నారు,

## సమాచార శాఖ నూతన డిప్యూటీ డైరెక్టర్‌గా ఆర్.వి.ఎస్. రామచంద్రరావు బాధ్యతల స్వీకరణ

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పిస్తాం డీడీ రామచంద్రరావు



**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, జనవరి 01** :సమాచార పౌర సంబంధాల శాఖ, కాకినాడ జిల్లా నూతన డిప్యూటీ డైరెక్టర్ మరియు డీఐపీఆర్ఓగా ఆర్.వి.ఎస్. రామచంద్రరావు గురువారం ఉదయం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. గత నెల 31న పదవీవిరమణ చేసిన డిప్యూటీ డైరెక్టర్ దాసరి నాగార్జున స్థానంలో ఆయనను ఈ పదవికి నియమించారు.ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో సమాచార పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాల్లో సేవలు అందించిన రామచంద్రరావు ప్రస్తుతం రాజమహేంద్రవరం స్టేట్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలతో కాకినాడ డిప్యూటీ డైరెక్టర్‌గా నియామకం లభించింది.పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పదవీవిరమణ చేసిన డీడీ దాసరి నాగార్జున, కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ,సిబ్బంది, మీడియా సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తానని తెలిపారు.అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికీ సత్వరంగా, సమగ్రంగా అందేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.అనంతరం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్ఓలను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 1:**కాట్రేనికోన మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలని బుధవారం ఘనంగా నిర్వహించారు కాశి శ్రీనివాసరావు తెదేపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బడుగు పుల్లారావు నాయకులు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబులు జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులను మండల స్థాయి అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు వారి వెంట పదవ నాయకులు ఉన్నారు.

## కొత్త ఏడాది అందరికీ మంచి జరగాలి..



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 1:**2026వ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, ఆనందమైన,ఆరోగ్యకరమైన జీవితం ఆ భగవంతుడు ప్రతీ ఒక్కరికీ ప్రసాదించాలని కాట్రేనికోన ఎస్ఐ అవినాష్ తెలిపారు.ఎన్నో ఆశలు,ఆనందాలు,సంతోషాలను మోసుకు వస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కాట్రేనికోన మండల ప్రజలకు,అభిమానులకు,అధికారులకు,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎస్ఐ అవినాష్ ఆధ్వర్యంలో పోలీసులు,సిబ్బంది నూతన సంవత్సర సందర్భంగా ఆయన కేకు కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయనను వివిధ గ్రామాల ప్రజలు అధికారులు,వ్యాపారస్తులు ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు,

## వృద్ధులకు దుస్తులు పంపిణీ.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 01;** మండల కేంద్రమైన ఆలమూరులో వృద్ధులకు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు.బుధవారం నూతన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భగా సునీల్ మాట్లాడుతూ పేదవారికి, ఆపన్నులకు అండగా నిలవడమే నూతన సంవత్సర స్ఫూర్తి అని అన్నారు.దీంతో పలువురు నాయకులు కుటుంబ సభ్యులను అభినందించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com